
భిక్కనూరులో సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి


ఎల్లారెడ్డిరూరల్ మండలం జంగమాయిపల్లిలో ఏఎంసీ చైర్‌పర్సన్ రజిత..


రాజంపేట మండలం తలమడ్లలో స్థానిక నాయకులు..


ఎల్లారెడ్డి మండలం లింగారెడ్డిపేటలో స్థానిక నాయకులు..


లింగంపేట మండలం శెట్పల్లిలో స్థానిక నాయకులు..


తాడ్వాయిలో స్థానిక నాయకులు..


నిజాంసాగర్ : గిర్నితండాలో స్థానిక నాయకులు..


పెద్దకొడప్‌గల్ : కాటేపల్లిలో స్థానిక నాయకులు..


పిట్లంలో స్థానిక నాయకులు..

సన్న బియ్యం పంపిణీతో పేదల్లో సంతోషం

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం ప్రారంభం


దోమకొండలో పీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి..

సాక్షి నెట్‌వర్క్ : రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీతో నిరుపేదల్లో సంతోషం వెల్లివిరిసిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిచారు.

పేదల సంక్షేమానికి కృషి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని భారత్ రోడ్‌లో రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.


కామారెడ్డి టౌన్ : పట్టణంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు


బాన్సువాడ రూరల్ : బోర్లంలో ..


మద్నూర్‌లో ..


బిచ్కుందలో..


గాంధారిలో ..

క్లుప్తంగా

రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయుడు



ఎల్లారెడ్డిరూరల్: పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నాగరాజు రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రతి మూడు నెలలకొకసారి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నాడు. మంగళవారం పాల్వంచ మండలం బండరామేశ్వర్‌పల్లిలో నిర్వహించిన శిబిరంలో రక్తదానం చేశాడు. ఈసందర్భంగా నాగరాజును రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు అభినందించారు.

కొమురవెల్లి మల్లన్న నాటక ప్రదర్శన



బాన్సువాడ రూరల్: మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా కొమురవెల్లి మల్లన్న నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. పాత్రాధారులు ప్రత్యేక వేషాధారణ, సాంస్కృతిక పాటలతో గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. నాటక ప్రదర్శనలో భాగంగా భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేశారు. కార్యక్రమంలో కొంకిసాయిలు, సాలె గంగాధర్, మంద సంజీవులు, గూన్ల సాయిలు, మాడ సిద్దు ,కొంకి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మూడు షాపులకు అందని సన్నబియ్యం

నిజాంసాగర్(జుక్కల్): ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా మంగళవారం వినియోగదారులకు సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. మహమ్మద్ నగర్ మండల కేంద్రంతో పాటు గున్కుల్, హసన్‌పల్లి గ్రామాల్లోని రేషన్ దుకాణాలకు సన్నబియ్యం సరఫరా కాలేదు. పిట్లంలోని సివిల్ సప్లయ్ గోదాం నుంచి సదరు రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరాలో జాప్యం కావడంతో వినియోగదారులకు సన్నబియ్యం అందలేదు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



గాంధారి/తాడ్వాయి (ఎల్లారెడ్డి): గాంధారి మండలం కాయితీ తండాలో మంగళవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు మాజీసర్పంచ్ గంగాధర్ తెలిపారు. తండాలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే మదన్ మోహన్ రూ.5 లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు. తాడ్వాయి మండలం హనుమాన్, పోచమ్మ ఆలయాల ఆవరణలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. రూ.5 లక్షలు ఎమ్మెల్యే మదన్ మోహన్ మంజూరు చేశారని తెలిపారు.

నాయకుల ముందస్తు అరెస్టు



కామారెడ్డి టౌన్/ఎల్లారెడ్డి/మద్నూర్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం నిలిపివేయాలని కోరుతూ హైదరాబాద్‌కు తరలివెళ్తున్నారని సమాచారంతో పట్టణ పోలీసులు మంగళవారం నాయకులను అరెస్టు చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరుణ్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ శివతో పాటు బీజేవైఎం జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నవీన్ కుమార్, సీఐటీయూ జిల్లా కన్వీనర్ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్‌లను ముందస్తుగా అరెస్టు చేశారు. పట్టణ, దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లకు వారిని తరలించారు. అలాగే ఎల్లారెడ్డిలో బీజేవైఎం నాయకులు మహేందర్, శంకర్, మద్నూర్‌లో బీజేవైఎం మండల అధ్యక్షుడు తుకారాంలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై వారిని విడుదల చేశారు.



మార్మోగిన హనుమాన్ నామస్మరణ

- అష్టోత్తర శత కుండాత్మక యజ్ఞం

బాన్సువాడ : పట్టణంలోని సరస్వతి ఆలయ ప్రాంగణం మంగళవారం హనుమాన్ నామస్మరణతో మార్మోగింది. హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామిజీ ఆధ్వర్యంలో అఖిల భారత హనుమాన్ దీక్ష సేవ సమితి వారు ఏర్పాటు చేసిన ఆంజనేయ దీక్ష స్వాముల 16వ సాముహిక మహా మండల పూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. విశ్వశాంతి కోసం సుదర్శన సహిత అష్టోత్తర శత కుండాత్మక మహాయజ్ఞం చేశారు. 108 మంది దంపతులచే ఈ మహాయజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞంలో వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి దంపతులు, ఆయన కుమార్తె అరుణ-వెంకట్‌రాంరెడ్డి దంపతులు, ఆలయ ధర్మకర్త పోచారం శంభూరెడ్డి దంపతులు పాల్గొన్నారు.


బాన్సువాడలో నిర్వహించిన యజ్ఞంలో పాల్గొన్న పోచారం కుటుంబ సభ్యులు

హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. హనుమాన్ విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప, సరస్వతి, శివ మాల దీక్షల స్వాముల భజన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు సాయాగౌడ్, అంబిల్‌పూర్‌రాజు, పాలకుర్తి దత్తు, వెంకటరమణ, నరేష్, శంకర్, మహేష్, చంద్రశేఖర్ స్వామి, ఉమేష్, సాయిబాబా తదితరులున్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం


ధర్మారెడ్డిలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు


లింగంపేటలో..

నాగిరెడ్డిపేట/లింగంపేట (ఎల్లారెడ్డి): గ్రామాల్లోని రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయడంపై నాగిరెడ్డిపేట, లింగంపేట మండలాల్లోని కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని తాండూర్‌లో, ధర్మారెడ్డిలో గల రేషన్ దుకాణాల వద్ద, లింగంపేట అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు చిత్రపటాలకు లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్‌పర్సన్ రజితరెడ్డి మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో లింగంపేట మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ జొన్నల రాజు, నాగిరెడ్డిపేట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, ఏఎంసీ మాజీచైర్మన్ వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన పోలీసులు



కామారెడ్డి క్రైం: గాయాలపాలై రోడ్డు పక్కన పడిపోయిన ఓ మతిస్థిమితం లేని వ్యక్తిపై పట్టణ పోలీసులు మానవత్వం చాటి వైద్యం అందేలా చేశారు. మంగళవారం ఉదయం కామారెడ్డి లోని పాత బస్టాండ్ ప్రాంతంలో ఓ మతిస్థిమితం లేని వ్యక్తి గాయలతో పడి ఉండటాన్ని బ్లూకోల్ట్ సిబ్బంది నర్సింలు, వెంకటేషులు గమనించారు. అతడికి అక్కడే సపర్యలు చేసి వెంటనే జనరల్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందేలా చేశారు. ప్రస్తుతం అతడు కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. పోలీసు సిబ్బందిని ఎస్‌హెచ్‌వో చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు.

ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెల ఏర్పాటు



సాక్షి ఎఫెక్ట్..

ఎల్లారెడ్డిరూరల్ : ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అనే శీర్షికన గత నెలలో ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ డీఈ విజయసారథి స్పందించారు. పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు అధికారులు కంచెలను ఏర్పాటు చేశారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండంలోని కాటేపల్లి గ్రామంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్ అందజేశారు. ఈకార్యక్రమంలో శామప్ప పటేల్, మోహన్, మల్లప్ప పటేల్, గంగ గౌడ్, హైమద్, నాగరాజు, మోగులా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు 1లో సత్తా చాటిన మాచారెడ్డి మండల వాసి



మాచారెడ్డి: మండలంలోని లచ్చాపేట గ్రామానికి చెందిన బూస ఉదయ్ కిరణ్ కుమార్ గ్రూపు 1లో 67వర్యాంక్ సాధించి సత్తా చాటాడు. ఉదయ్ తండ్రి ట్రాన్స్‌కోలో ఉద్యోగం చేస్తూ పదోతరగతి నుంచి బీటెక్ వరకు హైదరాబాద్ లో చదివించారు. తమ గ్రామ వాసికి గ్రూపు 1లో 67వ ర్యాంక్ వచ్చినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఉదయ్‌ని అభినందించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

బాన్సువాడ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మంత్రి అంజవ్వ అన్నారు. మంగళవారం మార్కెట్ కమిటీ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ రూ.500 ఇవ్వనున్నట్లు ఆమె అన్నారు. దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు కృష్ణ రెడ్డి, వ్యాపార వేత్త నాగులగామ వెంకన్న, ఏఎంసీ డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.

బాన్సువాడ రూరల్: రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, మద్దతుధరను సద్వినియోగం చేసుకోవాలని బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మంత్రి అంజవ్వ కోరారు. మంగళవారం మండలంలోని రాంపూర్, ఇబ్రాహింపేట్ తదితర గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మంత్రి గణేష్, వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, షేక్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.


మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ మంత్రి అంజవ్వ

ఆధ్యాత్మికం

పోలేరమ్మకు బోనాల సమర్పణ



రాజంపేట : మండలంలోని బస్వన్నపల్లి గ్రామంలో మంగళవారం గ్రామస్తులు పోలేరమ్మకు బోనాలను సమర్పించారు. గ్రామంలో ఉగాది పండగను పురస్కరంచుకుని రెండో రోజు బోనాల ఊరేగింపు కార్యక్రమం చేపట్టనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

నేడు రాజరాజేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని వజ్జపల్లి గ్రామంలో బుధవారం నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. 4న మధ్యాహ్నం శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి రోజు ఒగ్గుకథ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

4నుంచి సుందరాకాండ యాగ సహిత శ్రీసీతారామ కల్యాణం

కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని రామేశ్వరపల్లి వద్ద గల శ్రీగణపతి సచ్చిదానందస్వామి ఆశ్రమంలో ఈనెల 4,5,6 తేదీల్లో శ్రీసుందరా కాండ యాగ సహిత సీతారామ కల్యాణ ఉత్సవం నిర్వహించనున్నట్టు ఆశ్రమ కమిటీ ప్రతినిధి బి.సీతారామారావు తెలిపారు. సుందరా కాండ హోమంలో పాల్గొనే వారు 9848408233, 9440690842, 995141557 నంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

ఆరుగురు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

కామారెడ్డి టౌన్ : మున్సిపల్ నీటి సరఫరా విభాగంలో విధుల నుంచి తొలగించిన 12 మంది కార్మికుల్లో ఆరుగురిని తిరిగి విధుల్లోకి తీసుకోవడం హర్షనీయమని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు వారు మాట్లాడారు. ఏఐటీయూసీ పోరాటం ఫలితంగా ఆరుగురు కార్మికులకు న్యాయం జరిగిందన్నారు. మిగతా కార్మికులను న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు వీఎల్. నర్సింహారెడ్డి, మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌రావు, నాయకులు ఆయాజ్ తదితరులున్నారు.


మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

సంక్షిప్తం

శ్రీరామ చంద్రస్వామి ఆలయ నూతన కార్యవర్గం



మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలోని శ్రీ రామ చంద్రస్వామి ఆలయ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైందని గ్రామపెద్దలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా సక్కర్ల బాల్‌కిషన్, వైస్ చైర్మన్‌గా చౌలావార్ అనిల్, ప్రధాన కార్యదర్శిగా తైదల్‌వార్ సునీల్, సహాయ కార్యదర్శిగా పాంచాల్ గోపాల్, మారుతి, కోశాధికారిగా వంగపల్లి యోగేశ్‌లను ఏకగ్రీవంగా ఎనుకున్నారు.

దోమకొండలో రెడ్డి సంఘం..

దోమకొండ: మండల కేంద్రంలో మంగళవారం రెడ్డి సంఘం -1 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా మన్నె సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కదిరె భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చిట్యాల రాజిరెడ్డి, సహాయ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, కోశాధికారిగా దుర్గారెడ్డిలను ఎన్నుకున్నారు.

దోమకొండలో మాదిగ యువజన సంఘం..

దోమకొండ: మండల కేంద్రంలో దోమకొండమాదిగ యువజన సంఘం నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా శంకర్, ఉపాధ్యక్షుడిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్, కార్యదర్శులుగా,రవి రాజేష్, కోశాధికారిగా శ్యామ్, గౌరవ సలహాదారులుగా శివలింగం, బోలెశ్వర్, దుర్గేష్, సాయి, సంపత్ తదితరులను ఎన్నుకున్నారు.

'రాజీవ్ వికాసం' గడువును వినియోగించుకోవాలి

తాడ్వాయి : రాజీవ్ యువవికాసం పథకానికి ప్రభుత్వం గడువు పొడిగించిందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ విభాగం ఎల్లారెడ్డి నియోజక వర్గం అధ్యక్షుడు గైని శివాజీ తెలిపారు. ఈఅవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

లింగంపేట : మండలంలోని పొల్కంపేట గ్రామానికి చెందిన కోర్పోతు నవీన్‌కుమార్ సోమవారం మృతి చెందడంతో స్నేహితులు ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం పదో తరగతి మిత్రులు స్నేహితుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రానికి చెందిన పంబల్ల నరేష్(25) అనే యువకుడు గుండెపోటుతో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం రాత్రి నరేష్‌కు ఛాతినొప్పి రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా హస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు. అప్పటికే మృతిచెందినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. అందరితో కలుపుగోలుగా ఉండే నరేష్ మృతి చెందడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.